**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.14.04.2018.**

**<u>భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఆయన సేవలను గుర్తు చేసుకున్న నగర పోలీస్ కమీషనర్</u>**

భారత రాజ్యాంగ నిర్మాత డా॥ శ్రీ బి.ఆర్. అంబేద్కర్ 127వ జయంతి సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ మరియు నగర పోలీసు అధికారులు అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి, ఆయన సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది.

ది.14.4.18న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం సమీపంలో డా॥ శ్రీ అంబేద్కర్ విగ్రహానికి నగర పోలీస్ కమీషనర్ గారు పూలమాల వేసి డా॥ శ్రీ బి.ఆర్. అంబేద్కర్ గారి రాజకీయ దృక్పదం మరియు సామాజిక సేవలు, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకుని కొనియాడారు.

కార్యక్రమంలో లా & ఆర్డర్ డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మరెడ్డి మరియు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి గుర్తు చేసుకోవడం జరిగింది.

--xx--